NRT
AP Non Resident Telugu Society

# E - Magazine April 2026 Edition



NRT
AP Non Resident Telugu Society

## Andhra Pradesh Non - Resident Telugu Society
(An Entity of Govt of AP)

## » విషయ సూచిక


| విషయం | పేజి నెం. |
|---|---|
| » అమరావతి అభివృద్ధిపై సీఎం చంద్రబాబు ప్రత్యేక సమీక్ష | 3 |
| » ఆంధ్రప్రదేశ్‌భవిష్యత్తును ముందుకు నడిపించే గ్లోబల్ రాజధానిగా అమరావతి | 4 |
| » అమరావతి Quantum Technology Center | 6 |
| » వైజాగ్‌లో Google Data Centre | 8 |
| » సాంకేతికత వైపు అడుగు జాతీయ సాంకేతిక దినోత్సవం | 10 |
| » ప్రవాసాంధ్ర భరోసా బీమా — ప్రవాసాంధ్రులకు ఆర్థిక భద్రత | 12 |
| » APNRTS - ఎక్స్‌గ్రేషియా | 16 |
| » ఏపీ పోలీస్ NRI సెల్ | 17 |
| » లేఔట్ ప్లాట్ మరియు అపార్ట్ మెంట్ కొనే ముందు పరిశీలించుకోవలిసిన అంశాలు | 18 |
| » "కుమార్ ఇంటికి రావాలి" - విదేశాల్లో ఉన్న ప్రతి తెలుగు మనసును కదిలించే ఓ వాస్తవ గాథ | 20 |
| » ఉద్యోగులు - పనితీరు | 22 |
| » నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు | 24 |
| » భూవివాదాల సమస్యల పరిష్కారం | 25 |
| » ఆంధ్రప్రదేశ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ... మైగ్రెంట్ రిసోర్స్ సెంటర్ (MRC) | 26 |
| » ప్రవాసాంధ్రులకు ప్రముఖ దేవాలయాల్లో ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు | 27 |
| » బుద్ధ పూర్ణిమ ప్రాముఖ్యత | 29 |
| » ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ కూచిపూడి నర్తకులు-సాంస్కృతిక వారసత్వానికి అద్దం | 30 |
| » పూతరేకులు | 31 |
| » విదేశాలకు వెళ్తున్నారా..? | 32 |



info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

# అమరావతి అభివృద్ధిపై సీఎం చంద్రబాబు ప్రత్యేక సమీక్ష



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ N.Chandrababu Naidu రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేసే దిశగా అమరావతి రాజధాని నిర్మాణం, మౌలిక వసతుల పురోగతి, పెట్టుబడుల ఆకర్షణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించారు.

అమరావతిని ప్రపంచ స్థాయి గ్రీన్‌ఫీల్డ్ రాజధానిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం తెలిపారు. రోడ్లు, ప్రభుత్వ భవనాలు, నీటి సరఫరా, డ్రైనేజ్, విద్యుత్, డిజిటల్ కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాల పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్రానికి భారీ పెట్టుబడులను తీసుకురావడానికి దేశీయ, అంతర్జాతీయ సంస్థలతో చర్చలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, పరిశ్రమలు, స్కిల్ డెవలప్‌మెంట్ రంగాల్లో పెట్టుబడులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు.

“అమరావతి కేవలం రాజధాని కాదు… ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు గ్రోత్ ఇంజిన్” అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు పెంచే విధంగా పారిశ్రామిక అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ చేపడుతున్నామని చెప్పారు.






ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గుండెగా నిలిచే Amaravati ఇప్పుడు అధికారికంగా ఏకైక రాజధానిగా కొత్త చరిత్రను రాస్తోంది. 2026లో పార్లమెంట్ ఆమోదించిన Andhra Pradesh Reorganisation (Amendment) Act ద్వారా “Amaravati shall be the new capital” అని స్పష్టంగా పేర్కొనడంతో, అమరావతి శాశ్వత రాజధానిగా తన స్థానాన్ని దృఢపరచుకుంది. దాదాపు ఒక దశాబ్దం పాటు కొనసాగిన అనిశ్చితికి తెరదించి, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులపై దృష్టి సారించింది ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి :అమరావతిని కేవలం పరిపాలనా కేంద్రంగా కాకుండా, Smart City, Green City,Economic Growth Engineగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. పెట్టుబడులు, అంతర్జాతీయ కంపెనీలు, ఆధునిక సదుపాయాలను ఆకర్షించే విధంగా ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ఇప్పటికే సుమారు ₹56,000 కోట్లకు పైగా విలువైన 90కి పైగా మెగా ప్రాజెక్టులు అమలులో ఉండటం, ఈ నగర అభివృద్ధి వేగాన్ని తెలియజేస్తోంది.

### భారీ నిర్మాణాలతో రూపుదిద్దుకుంటున్న రాజధాని -Governance Hub —— పరిపాలనకు కేంద్ర బిందువు

అమరావతిలో ప్రభుత్వ పరిపాలనకు అవసరమైన అన్ని కీలక భవనాలు ఒకే ప్రాంతంలో నిర్మాణం జరుగుతోంది.శాసనసభ (Assembly),సచివాలయం (Secretariat), వివిధ శాఖల కార్యాలయాలు (Finance, Education, Health) ఇవన్నీ కలిపి ఒక సమగ్ర Governance Hubగా అభివృద్ధి చెందుతున్నాయి.

BITS Pilani తన కొత్త క్యాంపస్ మన Amaravatiలో BITS Pilani దేశంలోని


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

అత్యున్నత ప్రైవేట్ విద్యాసంస్థలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. రాజస్థాన్‌లోని పిలాని పట్టణంలో 1964లో ప్రముఖ పారిశ్రామికవేత్త Ghanshyam Das Birla ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయం, ఇంజనీరింగ్, సైన్స్, ఫార్మసీ మరియు మేనేజ్‌మెంట్ రంగాల్లో ఉన్నత ప్రమాణాల విద్యను అందిస్తూ దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. ఆధునిక బోధన విధానాలు, పరిశోధనకు ప్రాధాన్యం, అంతర్జాతీయ స్థాయి ల్యాబ్ సదుపాయాలు, పరిశ్రమలతో అనుసంధానం వంటి అంశాలు ఈ సంస్థను ఇతర విద్యాసంస్థలతో పోలిస్తే ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా మంచి పేరును సంపాదించిన ఈ సంస్థకు హైదరాబాద్, గోవా, దుబాయ్ వంటి ప్రాంతాల్లో కూడా క్యాంపస్‌లు ఉన్నాయి.

ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాజధాని Amaravati లో BITS Pilani తన కొత్త క్యాంపస్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. సుమారు 10,000 విద్యార్థుల సామర్థ్యంతో, దశలవారీగా అభివృద్ధి చేయనున్న ఈ క్యాంపస్‌ను అత్యాధునిక సదుపాయాలతో నిర్మించనున్నారు. ముఖ్యంగా Artificial Intelligence, Data Science, Robotics, Quantum Technology వంటి భవిష్యత్ టెక్నాలజీ రంగాలకు సంబంధించిన కోర్సులకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రణాళిక ఉంది. అదనంగా పరిశోధన కేంద్రాలు, ఇన్నోవేషన్ హబ్‌లు, స్టార్టప్ ఇంక్యుబేషన్ సెంటర్‌లను కూడా ఏర్పాటు చేయనున్నారు.

ఈ ప్రాజెక్ట్ ద్వారా అమరావతి ఒక ప్రముఖ విద్యా మరియు పరిశోధన కేంద్రంగా రూపుదిద్దుకోనుండగా, రాష్ట్ర యువతకు ప్రపంచ స్థాయి విద్య స్థానికంగానే అందుబాటులోకి రానుంది. అలాగే, విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభించడంతో పాటు, చుట్టుపక్కల ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి కూడా ఇది కీలకంగా మారనుంది. మొత్తంగా, అమరావతిలో BITS Pilani క్యాంపస్ ఏర్పాటు రాష్ట్ర విద్యా రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది.



# అమరావతి

## Quantum Technology Center




Quantum Technology Center భవిష్యత్తు టెక్నాలజీలను సృష్టించే కేంద్రం. ఇక్కడ కొత్తగా వచ్చే కంప్యూటర్లు, సాఫ్ట్‌వేర్, సెక్యూరిటీ టెక్నాలజీలపై పరిశోధనలు జరుగుతాయి. ఇది ఒక సాధారణ ఆఫీస్ కాదు. ఇది శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, విద్యార్థులు కలిసి కొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించే స్థలం. Quantum టెక్నాలజీ Quantum Mechanics అనే శాస్త్రంపై ఆధారపడి ఉంటుంది. ఇది ఉపయోగించే ప్రధాన కాన్సెప్ట్స్ :Superposition (ఒకేసారి రెండు స్టేట్స్‌లో ఉండటం), Entanglement (దూరంగా ఉన్న పార్టికల్స్ కనెక్ట్ అవడం), Quantum bits (Qubits). Quantum Computing అంటే ఇది సాధారణ కంప్యూటర్లకు భిన్నంగా పనిచేస్తుంది. దీనితో తయారయ్యే కంప్యూటర్లు చాలా వేగంగా పనిచేస్తాయి. క్లిష్ట సమస్యలను కూడా సులభంగా పరిష్కరిస్తాయి. ఉదాహరణకు ఒక పెద్ద లెక్కను చేయాలి అనుకోండి, సాధారణ కంప్యూటర్ కు కొన్ని రోజులు పట్టే పని Quantum కంప్యూటర్ కొన్ని నిమిషాలు చాలు. ఉదాహరణకు Drug discovery, Climate modelling, Cyber security, AI development. ఇదే Quantum టెక్నాలజీ శక్తి.


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

## Amaravati Quantum Valley - ఒక మహా విజన్

ప్రభుత్వం అమరావతిని Quantum Technology Hub Artificial Intelligence Hub, Data Center Hub గా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఈ మొత్తం ప్రణాళికకు పేరు: “Quantum Valley” అని పెట్టారు. Quantum Technology Center లో ఉన్నత విద్యను అందిస్తూ విద్యార్థులకు భవిష్యత్తు టెక్నాలజీలు నేర్పుతారు.ప్రత్యేక కోర్సులు, రీసెర్చ్ ప్రోగ్రామ్‌లు ఉంటాయి.స్టార్టప్స్‌కు సపోర్ట్ ఉంటుంది. Quantum computing పై ప్రయోగాలు చేస్తారు. సైబర్ సెక్యూరిటీ, AI అభివృద్ధి చేస్తారు. Advanced physics & computing నేర్పిస్తారు. పెద్ద IT కంపెనీలు వస్తాయి.వేలాది ఉద్యోగాలు సృష్టింపబడతాయి. విదేశీ యూనివర్సిటీల భాగస్వామ్యం ఉంటుంది. అంతర్జాతీయ టెక్ కంపెనీల భాగస్వామ్యం ఉంటుంది. QTC ని Amaravati లోని Innovation Zone,Finance District, Universities కి దగ్గరలో ఏర్పాటు చేస్తున్నారు. ఈ QTC వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తాయి. ప్రపంచ స్థాయి గుర్తింపు వస్తుంది. టెక్నాలజీ అభివృద్ధి చెందుతుంది. యువతకు మరిన్ని హైటెక్ ఉద్యోగాలు వస్తాయి. విదేశాలకు వెళ్లకుండా ఇక్కడే మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రాష్ట్రానికి గ్లోబల్ గుర్తింపు వస్తుంది. Quantum టెక్నాలజీలో భారత్ ముందంజలోకి వెళ్తోంది. దేశంలో Hyderabad = IT City కాగా, Bangalore = Startup Hub కాగా, Amaravati = Quantum Future City అవుతుంది. భవిష్యత్తు లో అంటే రాబోయే 10–20 సంవత్సరాల్లో Quantum కంప్యూటర్లు సాధారణం అవుతాయి. డాక్టర్లు కొత్త మందులు త్వరగా కనిపెడతారు. బ్యాంకింగ్ మరింత సురక్షితం అవుతుంది. Artificial Intelligence మరింత శక్తివంతం అవుతుంది. ఈ మార్పుల కేంద్రంగా అమరావతి నిలుస్తుంది. Quantum Technology Center భవిష్యత్తు టెక్నాలజీ పరిశోధన & అభివృద్ధి కేంద్రం అవుతుంది. అమరావతిని ప్రపంచ స్థాయి టెక్ నగరంగా మార్చే కీలక ప్రాజెక్ట్ ఇది.



# వైజాగ్‌లో Google Data Centre

## భారతదేశంలో అతిపెద్ద AI & డిజిటల్ టెక్నాలజీ కేంద్రం

## వైజాగ్‌ను AI Hubగా, Cloud Hubగా, Data Centre Capitalగా మార్చడం ప్రభుత్వం లక్ష్యం.




ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచే ప్రాజెక్ట్ ప్రారంభమైంది. ప్రపంచ ప్రఖ్యాత టెక్ సంస్థ Google తన భారీ AI Data Centre (Artificial Intelligence Hub) ను ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం వద్ద నిర్మాణం ప్రారంభించింది. ఈ భారీ ప్రాజెక్ట్ వైజాగ్ పరిసర ప్రాంతాలైన తార్లువాడ, ఆదివివరం,రాంబిల్లి లో సుమారు 600 ఎకరాల్లో నిర్మిస్తున్నారు. ఇది భారతదేశంలోనే అత్యంత పెద్ద విదేశీ పెట్టుబడులలో ఒకటి. సుమారు $15 బిలియన్ (దాదాపు ₹1.3 లక్షల కోట్లు) పెట్టుబడి పెడుతున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో భారీ AI Data Centres,Cloud Infrastructure, Data Storage Systems, High-speed Internet & Submarine Cable Network మొత్తం ఒక Gigawatt-scale (అత్యంత భారీ) టెక్నాలజీ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను Google తో పాటు AdaniConneX, Airtel (Nxtra) సంస్థలు కలిసి నిర్మిస్తున్నాయి. భారత్‌లో AI (Artificial Intelligence) శక్తిని పెంచడం, పెద్ద కంపెనీలు, స్టార్టప్స్‌కు డేటా సదుపాయాలు అందించడం, డిజిటల్ ఇండియాను మరింత బలపరచడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. ఈ హబ్ వల్ల వైజాగ్


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678




ప్రపంచ AI మ్యాప్‌లో చోటు సంపాదిస్తుంది. సముద్ర తీరంలో ఉండటం (Subsea cables కి సులువు), మంచి వాతావరణం ఉండటం, భూమి అందుబాటులో ఉండటం,ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఉండటం వైజాగ్ ను ఎంపిక చేయడానికి కారణాలు గా కనపడుతున్నాయి. వైజాగ్ త్వరలో "AI Patnam"గా మారే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్ట్ వల్ల లక్షలాది ఉద్యోగాలు (direct + indirect) రానున్నాయి. IT, AI, Cybersecurity రంగాల్లో అవకాశాలు వస్తాయి. కొత్త కంపెనీలు రావడం జరుగుతుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పెద్ద బూస్ట్ వస్తుంది. వైజాగ్ ను AI Hub గా, Cloud Hub గా, Data Centre Capital గా మార్చడం ప్రభుత్వం లక్ష్యం. ఇది హైదరాబాద్ IT అభివృద్ధిలా, కొత్త టెక్ నగరంగా మారే దిశలో ఉంది

## డేటా సెంటర్ వల్ల గ్రామాల్లో ప్రజలు పొందే లాభాలు




డేటా సెంటర్‌లోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాల వారికి Security jobs,Drivers, helpers, Maintenance పనులు,Construction పనులుదొరుకుతాయి. చదువు తక్కువ ఉన్నవారికీ కూడా అవకాశాలు ఉంటాయి. పెద్ద కంపెనీ రావడం వల్ల కొత్త రోడ్లు వేస్తారు. డ్రైనేజ్, నీటి సదుపాయం పెరుగుతుంది. బస్సులు, ట్రాన్స్‌పోర్ట్ పెరుగుతుంది. Data centre కి 24 గంటల పవర్ అవసరం ఉంటుంది, ఫాస్ట్ ఇంటర్నెట్ అవసరం ఉంటుంది కాబట్టి కరెంట్ & నెట్ సదుపాయంలో మెరుగుదల కనిపిస్తుంది. పవర్ లైన్స్ అప్‌గ్రేడ్ అవుతాయి. ఫైబర్ మరియు ఇంటర్నెట్ గ్రామాలకు కూడా వస్తుంది. చిన్న వ్యాపారాలు పెట్టుకోవడానికి (హోటల్స్,టీ షాపులు) అవకాశాలు పెరుగుతాయి. ట్రాన్స్‌పోర్ట్ పెరుగుతుంది. కంపెనీలు / ప్రభుత్వం Skill training centers పెడతాయి. కంప్యూటర్ ట్రైనింగ్ ఇస్తాయి. యువతకు కొత్త కోర్సులు వస్తాయి. పెద్ద ప్రాజెక్ట్స్ వల్ల ఆసుపత్రులు పెరుగుతాయి,మెడికల్ క్యాంప్స్ వస్తాయి,అంబులెన్స్ సదుపాయం మెరుగవుతుంది. భూముల విలువ పెరుగుతుంది. కాలక్రమేణా గ్రామం, టౌన్‌గా మారే అవకాశం ఉంది, అభివృద్ధి వేగంగా జరుగుతుంది.

# సాంకేతికత వైపు అడుగు
# జాతీయ సాంకేతిక దినోత్సవం




భారతదేశంలో ప్రతి సంవత్సరం మే 11న జాతీయ సాంకేతిక దినోత్సవంను ఘనంగా జరుపుకుంటారు. దేశ సాంకేతిక రంగంలో సాధించిన విశిష్ట విజయాలను స్మరించు కోవడానికి, అలాగే యువతలో శాస్త్ర సాంకేతిక రంగాలపై ఆసక్తిని పెంపొందించడానికి ఈ రోజు ప్రత్యేకంగా గుర్తించబడింది.1998 మే 11న రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో భారతదేశం విజయవంతంగా అణు పరీక్షలు నిర్వహించింది. ఈ ఘనతతో భారత్ ప్రపంచ అణుశక్తి దేశాల సరసన నిలిచింది. ఈ చారిత్రాత్మక సంఘటనను గుర్తుగా తీసుకుని మే 11ను జాతీయ సాంకేతిక దినోత్సవంగా ప్రకటించారు.ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా పలు శాస్త్ర సాంకేతిక సంస్థలు, విద్యాసంస్థలు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తాయి. సాంకేతిక ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, పరిశోధనలు, డిజిటల్ అభివృద్ధి వంటి అంశాలపై చర్చలు, ప్రదర్శనలు జరుగుతాయి. ముఖ్యంగా యువ శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, ఆవిష్కర్తలను ప్రోత్సహించే కార్యక్రమాలు ఈ రోజుకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.ఇటీవలి కాలంలో డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా దేశం సాంకేతిక రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతోంది. అంతరిక్ష పరిశోధనలు, ఐటీ రంగం, ఆరోగ్య సాంకేతికత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి విభాగాల్లో భారత్ ప్రపంచవ్యాప్తంగా తన ప్రతిభను చాటుతోంది. జాతీయ సాంకేతిక దినోత్సవం మన


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

దేశ అభివృద్ధిలో సాంకేతికత పాత్రను గుర్తు చేస్తూ, భవిష్యత్ తరాలకు కొత్త ఆవిష్కరణల దిశగా ముందుకు సాగేందుకు ప్రేరణనిస్తుంది.

## సాంకేతిక రంగ అభివృద్ధికి ప్రభుత్వ కృషి

మే 11న జరుపుకునే జాతీయ సాంకేతిక దినోత్సవం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక రంగ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తోంది. రాష్ట్రాన్ని డిజిటల్ మరియు ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ, ఎలక్ట్రానిక్స్, స్టార్టప్ రంగాలను ప్రోత్సహించడానికి ప్రత్యేక విధానాలు రూపొందించబడుతున్నాయి. విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ వంటి నగరాలను టెక్నాలజీ కేంద్రాలుగా అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టారు. స్టార్టప్‌లకు ఆర్థిక సహాయం, మెంటారింగ్, ఇన్క్యుబేషన్ సెంటర్ల ఏర్పాటు వంటి చర్యలు యువ పారిశ్రామికవేత్తలకు పెద్ద ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయి.అదేవిధంగా, ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభంగా అందించడానికి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను విస్తృతంగా వినియోగిస్తున్నారు. ఈ-గవర్నెన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (RTGS) వంటి వ్యవస్థల ద్వారా పారదర్శకత, వేగం పెరిగింది. రైతులు, విద్యార్థులు, మహిళలు వంటి వర్గాలకు టెక్నాలజీ ఆధారిత సేవలను అందించడం ద్వారా సామాజిక అభివృద్ధికి తోడ్పడుతున్నారు. విద్యా రంగంలో కూడా ప్రభుత్వం సాంకేతికతను విస్తృతంగా ప్రవేశపెడుతోంది. డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్‌లు, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు ద్వారా విద్యార్థుల్లో టెక్నాలజీపై అవగాహన పెంచుతోంది.జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అవగాహన కార్యక్రమాలు, సదస్సులు, ప్రదర్శనలు టెక్నాలజీ ప్రాముఖ్యతను ప్రజలకు చేరవేస్తున్నాయి. ఈ విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక రంగంలో ముందంజలో ఉండేలా కృషి చేస్తూ, భవిష్యత్తు అభివృద్ధికి బలమైన పునాది వేస్తోంది.

## సాంకేతిక అభివృద్ధిలో ప్రవాసాంధ్రుల కీలక పాత్ర

మే 11న జరుపుకునే జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంలో విదేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రజలు (NRIs) కూడా సాంకేతిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్ఆర్ఐలు తమ జ్ఞానం, అనుభవం, పెట్టుబడులు ద్వారా భారతదేశానికి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సాంకేతికంగా బలాన్ని అందిస్తున్నారు. అమెరికా, యూరప్, మధ్యప్రాచ్యయత్యం వంటి దేశాల్లో ఉన్న తెలుగు ఐటీ నిపుణులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభ్యసించి, ఆ అనుభవాన్ని స్వదేశ అభివృద్ధికి వినియోగిస్తున్నారు. స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టడం, కొత్త టెక్నాలజీలను పరిచయం చేయడం, యువతకు మార్గదర్శకత్వం ఇవ్వడం వంటి చర్యల ద్వారా వారు కీలక భాగస్వాములుగా నిలుస్తున్నారు.ప్రత్యేకంగా Andhra Pradesh Non-Resident Telugu Society వంటి సంస్థల ద్వారా ఎన్ఆర్ఐలు ప్రభుత్వంతో అనుసంధానమై, వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. నైపుణ్య అభివృద్ధి (Skill Development), ఇన్నోవేషన్, డిజిటల్ సేవల విస్తరణ వంటి రంగాల్లో వారి సహకారం రాష్ట్రానికి మేలును చేకూరుస్తోంది. అదనంగా, ఎన్ఆర్ఐలు గ్లోబల్ మార్కెట్లకు అనుసంధానం కల్పించడం ద్వారా రాష్ట్రంలోని వ్యాపారాలు అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి సహాయపడుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా వ్యవసాయం, ఆరోగ్యం, విద్య వంటి రంగాల్లో కొత్త మార్పులను తీసుకురావడంలో కూడా వారు భాగస్వాములవుతున్నారు.జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా ఎన్ఆర్ఐల పాత్ర దేశ అభివృద్ధిలో ఎంత ముఖ్యమో గుర్తుచేస్తుంది. వారి అనుభవం, నైపుణ్యం, పెట్టుబడులు భారతదేశాన్ని సాంకేతికంగా మరింత ముందుకు తీసుకెళ్లడంలో కీలక శక్తిగా నిలుస్తున్నాయి.

# ప్రవాసాంధ్ర భరోసా బీమా – ప్రవాసాంధ్రులకు ఆర్థిక భద్రత




ప్రవాసాంధ్రుల సంక్షేమం, అభివృద్ధి మరియు భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఎన్ఆర్టీఎస్ (APNRTS) ద్వారా "ప్రవాసాంధ్ర భరోసా బీమా" పథకాన్ని అమలు చేస్తోంది. విదేశాల్లో పనిచేస్తున్న లేదా చదువుతున్న తెలుగు ప్రజలకు ఈ పథకం ఆర్థిక రక్షణను కల్పిస్తుంది.

రోజుకు కేవలం 55 పైసలు చెల్లిస్తే చాలు, రూ.10 లక్షల విలువైన ప్రమాద బీమా రక్షణ పొందే అవకాశం ఈ పథకం ద్వారా లభిస్తుంది."ఇది కేవలం బీమా మాత్రమే కాదు – ప్రవాసాంధ్రులకు, వారి కుటుంబాలకు ఒక పెద్ద భరోసా" అనే భావనతో ఈ పథకం రూపొందించబడింది.

## బీమా పొందేందుకు అర్హతలు

- 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి.

## బీమా ప్రీమియం

- ఉద్యోగులు / వలస కార్మికులు – 3 సంవత్సరాలకు కేవలం రూ.590
- విద్యార్థులు – 1 సంవత్సరానికి కేవలం రూ.218

## బీమా ద్వారా లభించే ప్రయోజనాలు

- బీమా తీసుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తూ మరణించినా లేదా ప్రమాదం వల్ల శాశ్వత అంగవైకల్యం కలిగినా రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయం అందుతుంది.
- ప్రమాదవశాత్తూ మరణించిన వారి భౌతిక కాయాన్ని స్వదేశానికి తరలించేందుకు అయ్యే ఖర్చులు చెల్లింపు. అలాగే ప్రమాదం వల్ల అంగవైకల్యం కలిగిన వ్యక్తి ఒక సహాయకుడితో కలిసి స్వదేశానికి రావడానికి సాధారణ తరగతి విమాన ఛార్జీలు చెల్లిస్తారు.
- ప్రమాదవశాత్తూ మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం పొందిన వారి కుటుంబ సభ్యులకు ఆసుపత్రి ఖర్చుల కోసం బీమా కాలపరిమితి వరకు సంవత్సరానికి రూ.50,000 వరకు సహాయం అందుతుంది.
- ప్రమాదవశాత్తూ గాయపడిన వ్యక్తి లేదా అనారోగ్యంతో


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

చికిత్స పొందాల్సి వచ్చినప్పుడు ఆసుపత్రి ఖర్చుల కోసం రూ.1 లక్ష వరకు చెల్లింపు ఉంటుంది.

- ప్రమాదం లేదా అనారోగ్యం వల్ల ఉద్యోగం చేయలేని స్థితి ఏర్పడితే, బాధితుడు ఒక సహాయకుడితో కలిసి స్వదేశానికి రావడానికి సాధారణ తరగతి విమాన ఛార్జీలు చెల్లించబడతాయి.
- బీమా చేయబడిన ప్రవాసాంధ్ర మహిళా ఉద్యోగులకు ప్రసూతి సంబంధిత ఖర్చులకు సహాయం అందుతుంది:
- సాధారణ ప్రసూతికి రూ.35,000 వరకు
- సిజేరియన్ ఆపరేషన్‌కు రూ.50,000 వరకు (పాలసీ జారీ అయిన తేదీ నుండి కనీసం 9 నెలల కాలవ్యవధి పూర్తి అయితే మాత్రమే ఈ ప్రయోజనం వర్తిస్తుంది.)
- ఉద్యోగ సమయంలో కంపెనీ యాజమాన్యంతో ఏవైనా సమస్యలు తలెత్తితే, వాటి పరిష్కారం కోసం అయ్యే న్యాయ ఖర్చులకు రూ.45,000 వరకు సహాయం అందించబడుతుంది.

## విద్యార్థులకు లభించే ప్రయోజనాలు

- బీమా తీసుకున్న విద్యార్థి ప్రమాదవశాత్తూ మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగినా రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయం అందుతుంది.
- ప్రమాదవశాత్తూ మరణించిన విద్యార్థి భౌతిక కాయాన్ని స్వదేశానికి తరలించేందుకు అయ్యే ఖర్చులు చెల్లిస్తారు. అలాగే ప్రమాదం వల్ల అంగవైకల్యం కలిగిన విద్యార్థి ఒక సహాయకుడితో కలిసి స్వదేశానికి రావడానికి సాధారణ తరగతి విమాన ఛార్జీలు చెల్లిస్తారు.
- ప్రమాదవశాత్తూ గాయపడిన లేదా అనారోగ్యానికి గురైన విద్యార్థి చికిత్స కోసం అయ్యే ఆసుపత్రి ఖర్చులకు రూ.1 లక్ష వరకు బీమా ద్వారా చెల్లింపు లభిస్తుంది.
- ప్రమాదం లేదా అనారోగ్యం కారణంగా చదువు కొనసాగించలేని పరిస్థితి ఏర్పడితే, విద్యార్థి ఒక సహాయకుడితో కలిసి స్వదేశానికి రావడానికి సాధారణ తరగతి విమాన ఛార్జీలు చెల్లించబడతాయి.

## కావాల్సిన పత్రాలు

- పాస్‌పోర్ట్ ముందు పేజీ
- పాస్‌పోర్ట్ వెనుక పేజీ
- విదేశీ నివాస ధృవీకరణ పత్రం (వీసా / సివిల్ ఐడి / ఆఫర్ లెటర్)

## మరిన్ని వివరాల కోసం

ఏపీఎన్ఆర్టీఎస్ (APNRTS) 24/7 హెల్ప్‌లైన్‌ను సంప్రదించండి
ఫోన్ నంబర్: +91 863 2340678
వాట్సాప్: +91 85000 27678
ఈ-మెయిల్: insurance@apnrts.com
పీవీబీ నమోదు (Registration):
https://apnrts.ap.gov.in/insurance

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో ప్రవాసాంధ్రుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఈ ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకం రూపొందించబడింది. ఈ బీమా పథకంలో చేరినప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న ఇతర సంక్షేమ పథకాలపై ఎటువంటి ప్రభావం ఉండదు. ప్రవాసాంధ్రుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పథకాలు యథావిధిగా కొనసాగుతాయి. కాబట్టి ఎలాంటి అపోహలకు లోనవ్వాల్సిన అవసరం లేదు.

## ప్రవాసాంధ్ర భరోసా బీమా నమోదు వివరాలు

(01.04.2026 నుండి 30.04.2026 వరకు)

- ఉద్యోగులు/వలస కార్మికులు: 2412
- విద్యార్థులు: 13
- మొత్తం నమోదులు: 2425

"ఆలస్యం అమృతం విషం" అని పెద్దలు చెప్పారు.
ప్రవాసాంధ్రులారా... ఇక ఎందుకు ఆలస్యం?
ఈ రోజే ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకంలో చేరండి.
మీకు తెలిసిన ఇతర ప్రవాసాంధ్రులను కూడా ఇందులో చేరేందుకు ప్రోత్సహించండి.


N₹T
AP Non Resident Telugu Society
ప్రవాసాంధ్ర భరోసా బీమా
➤ ప్రవాసాంధ్రుల సంక్షేమం, అభివృద్ధి, భద్రతలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం APNRT Society ద్వారా అందిస్తున్న పధకం "ప్రవాసాంధ్ర భరోసా బీమా'
➤ 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, ఉద్యోగులు లేదా వలస కార్మికులు 3 సంవత్సరాలకు కేవలం 590/- రూపాయలు.... విద్యార్థులు అయితే ఒక సంవత్సరానికి కేవలం 218/- రూపాయలు చెల్లించి ఈ బీమా పొందవచ్చు.
➤ ఈ బీమా తీసుకున్న వ్యక్తి ప్రమాదం వలన మరణించినా, శాశ్వత అంగవైకల్యం కలిగినా 10 లక్షల రూపాయల ఆర్ధిక సహాయం.
➤ ప్రమాదం వలన సంభవించే గాయాలు, అనారోగ్యం చికిత్సకు అయ్యే హాస్పిటల్ ఖర్చులకు లక్ష రూపాయిలు వరకు....
➤ బీమా తీసుకున్న మహిళా ఉద్యోగులకు ప్రసూతి హాస్పిటల్ ఖర్చులకు 50 వేల రూపాయిలు వరకు....
మరెన్నో ప్రయోజనాలు....
కావాల్సిన పత్రాలు డాక్యుమెంట్స్ : పాస్‌పోర్ట్ ఫ్రంట్ పేజీ, పాస్‌పోర్ట్ బ్యాక్ పేజీ, ఫారిన్ రెసిడెన్స్ ప్రూఫ్ (వీసా లేదా సివిల్ ఐడీ లేదా అకామా లేదా ఆఫర్ లెటర్).
PBB
Scan & Login for PBB Registration
మరిన్ని వివరాలకు : APNRTS 24/7 హెల్ప్ లైన్ నెంబర్ +91 863 2340678 ,
వాట్సాప్ నెంబర్ +91 8500027678, insurance@apnrts.com ను సంప్రదించగలరు.

# APNRTS - ఎక్స్‌గ్రేషియా

విదేశాల్లో నివసిస్తున్న ఆంధ్రప్రదేశ్ తెలుగు ప్రజలకు అండగా నిలిచే Andhra Pradesh Non-Resident Telugu Society సంస్థ, అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక సహాయం అందించే "ఎక్స్‌గ్రేషియా సేవలు" ద్వారా ముఖ్యమైన మానవతా కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

**ఎక్స్‌గ్రేషియా:** ఎక్స్‌గ్రేషియా అనేది అత్యవసర పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం లేదా సంస్థలు అందించే ప్రత్యేక ఆర్థిక సహాయం. ఇది బాధితులకు తక్షణ ఉపశమనం కల్పించడమే ప్రధాన లక్ష్యం. APNRTS ద్వారా ఈ సహాయం ప్రధానంగా విదేశాల్లో మరణించిన ఎన్ఆర్ఐల కుటుంబాలకుఅందించబడుతుంది:

## ప్రక్రియ ఎలా ఉంటుంది?

1 బాధిత కుటుంబం లేదా సంబంధిత వ్యక్తి APNRTSను సంప్రదించడం
2. అవసరమైన పత్రాల సమర్పణ (పాస్‌పోర్ట్, మొదలైన వివరాలు)
3. కేసు పరిశీలన మరియు ధృవీకరణ
4. తక్షణ సహాయం మంజూరు

## ప్రాముఖ్యత

ఈ ఎక్స్‌గ్రేషియా సేవలు విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలకు భరోసాను కల్పిస్తాయి. అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం తమతో ఉంది అనే నమ్మకాన్ని పెంపొందిస్తాయి. ప్రత్యేకంగా గల్ఫ్ దేశాల్లో పని చేసే కార్మికులకు ఈ సేవలు జీవనాధారంగా నిలుస్తున్నాయి.

APNRT Society అందిస్తున్న ఎక్స్‌గ్రేషియా సేవలు, కష్టసమయంలో ఉన్న ఎన్ఆర్ఐలకు ఒక మానవతా చేయూతగా నిలుస్తున్నాయి. ఈ సేవలు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, భావోద్వేగ పరంగా కూడా కుటుంబాలకు ధైర్యాన్ని అందిస్తున్నాయి.



GOVERNMENT OF
ANDHRA PRADESH



# EX GRATIA
# RELIEF SCHEME

**SUPPORTING FAMILIES IN TIMES OF NEED**

The Government of Andhra Pradesh extends financial support to the families of deceased persons who have passed away while living or working abroad.

## EX GRANT AMOUNT

**₹ 50,000/-**

(Rupees Fifty Thousand Only)

## KEY FEATURES

**FINANCIAL SUPPORT**
to bereaved families
for immediate relief

**ASSISTANCE**
for families in
difficult times

**GOVERNMENT SUPPORT**
from the Government
of Andhra Pradesh

## ELIGIBILITY

Families of deceased persons who died while residing or working abroad.

## HOW TO APPLY

Apply through APNRTS portal or visit the nearest APNRTS office.

apnrts.ap.gov.in | APNRTS ANDHRA PRADESH NON-RESIDENT TELUGU SOCIETY | 8500027678

*Together, we stand with you in this time of sorrow.*

# ఏపీ పోలీస్ NRI సెల్

విదేశాల్లో నివసిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రజల భద్రత, హక్కులు, గౌరవాన్ని పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ లక్ష్యంతో ఏపీ పోలీస్ NRI సెల్ను ఏర్పాటు చేసి, అది ఏపీ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS)కు చెందిన అధికారిక విభాగంగా పనిచేస్తోంది.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులకు ఇది ప్రభుత్వ భరోసాగా నిలుస్తోంది. విదేశాల్లో ఉద్యోగాలు, వ్యాపారం, నివాసం లేదా ఇతర కారణాల కోసం వెళ్లిన వారు ఎదుర్కొనే అనేక సమస్యలకు చట్టపరమైన మార్గదర్శకం, పోలీస్ సహాయం, విచారణ అందించడం ఈ సెల్ ప్రధాన లక్ష్యం.




# AP Investment Safety & Security Cell

### 1. Case Details – APRIL

Section / Department: APNRI Cell

| Category | No. of Cases |
|---|---|
| Property Disputes with criminal intimidation | 07 |
| Marital / Cheating | 08 |
| Others | 07 |
| Total Cases Received | 22 |

### 3. Action Taken – for the previous month (April)

| Status | No. of Cases |
|---|---|
| Under Investigation | 21 |
| Petition Pending at Court | 0 |
| Resolved | 01 |
| Details Required from Petitioner | 0 |
| Total Cases | 22 |

### 4. Country-wise Case Distribution

| S. No. | Country | Total Cases |
|---|---|---|
| 1 | USA | 09 |
| 2 | Australia | 01 |
| 4 | Middle East | 05 |
| 6 | UK | 02 |
| 8 | Denmark | 01 |
| 9 | Germany | 01 |
| 10 | Switzerland | 01 |
| 11 | India | 02 |
| Total | | 22 |

# లేఔట్ ప్లాట్ మరియు అపార్ట్ మెంట్ కొనే ముందు పరిశీలించుకోవలిసిన అంశాలు



### 1. భూ రికార్డులు :అడంగల్ మరియు FMB స్కెచ్:

నిర్దిష్ట సర్వే నంబరు భూమి యాజమాన్యానికి సంబంధించిన వివరములు మరియు దాని వర్గీకరణను(land classification) ఇది నిర్ధారిస్తుంది. సదరు వివరములు మీ భూమి వెబ్సైటు నందు పరిసీలించవచ్చును.

**భూ వినియోగ/మార్పిడి ఉత్తర్వులు(NALA):** వ్యవసాయ భూమిని వ్యవసాయేతర లేదా నివాస అవసరాల కోసం మార్చారనే విషయాన్ని ఇది నిర్ధారిస్తుంది.

### ౨.టైటిల్ & యాజమాన్య పత్రాలు

- **అసలు అమ్మకపు దస్తావేజు:** ప్రస్తుత యజమాని యొక్క టైటిల్‌ను చూపించే ప్రధాన దస్తావేజు
- **అనుసంధాన పత్రాలు:** టైటిల్ మొదటి యజమాని నుండి ప్రస్తుత విక్రేతకు సక్రమంగా బదిలీ చేయబడిందని తెలిపే మునుపటి దస్తావేజుల గొలుసు.
- **ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్ (EC):** IGRS AP


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678




పోర్టల్‌లో గత కొన్నిసంవత్సరాలుగా సదరు ఆస్తికి సంబందించిన బదలాయింపులు, తనఖాలు తెలియపరుచును.

- **మ్యుటేషన్ పత్రం/పన్ను పత్రం:** రెవెన్యూ/పురపాలక సంఘాల రికార్డులలో యజమాని పేరు నవీకరించబడిందని/పొందుపరిచినది నిర్ధారిస్తుంది.

## 3. ప్రభుత్వ ఆమోదాలు

- **భవనం/లేఅవుట్ ఆమోదము పొందినప్లాన్:** స్థానిక అధికార సంస్థ ద్వారా ప్లాన్ ఆమోదించబడిందో లేదో ధృవీకరించుకోవలసి వున్నది.
- **ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ (OC):** ఫ్లాట్లు/అపార్ట్‌మెంట్ల కోసం, భవనం సక్రమంగా నిర్మాణం పూర్తయిందని మరియు నివాసానికి అధికారం ఉందని ఈ సర్టిఫికేట్ నిర్ధారిస్తుంది.
- **NOC (నో అబ్జెక్షన్ సర్టిఫికేట్లు) :** అవసరమగు నిర్మాణములలో అగ్నిమాపక, ఎయిర్పోర్ట్, పర్యావరణ సంబంధిత, రైల్వే మరియు నీటిపారుదల శాఖల అధికారుల నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్లు వున్నది లేనిది పరిశీలించవలెను.
- **RERA రిజిస్ట్రేషన్:** ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ RERA వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేయబడిందో లేదో తనిఖీ చేయవలసి వున్నది.

## 4. భౌతిక స్థల పరిశీలన

- **సరిహద్దుల ధృవీకరణ:** భౌతిక సరిహద్దులను FMB స్కెచ్ మరియు సర్వే నంబర్లతో సరిపోల్చుకోవలసి వున్నది.లేఔట్ / భవనము విక్రేత స్వాదీనంలో వున్నది లేనిది తెలుసుకోనవలెను.సదరు స్థలముగుండా ఎలక్ట్రికల్/ Hi-tension లైన్స్, వాటర్ చానల్స్ పోవుచున్నది లేనిది పరిశీలించుకోనవలసి వున్నది. లేఔట్ ప్లాట్ నకు ఆమోదము పొందిన ప్లాను ప్రకారము ప్లాట్ నెంబర్ వున్నది లేనిది సరిపోల్చుకోవలసి వున్నది. లేఔట్ / భవనము నిర్మాణములో ప్లాన్ ప్రకారము నిరిమించబడినది లేనిది మరియు Amenities, Openspace & TOTLOT వున్నది లేనిది సరిపోల్చుకోవలసి వున్నది.

# "కుమార్ ఇంటికి రావాలి" - విదేశాల్లో ఉన్న ప్రతి తెలుగు మనసును కదిలించే ఓ వాస్తవ గాథ



ఆంధ్రప్రదేశ్లోని పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలానికి చెందిన యువకుడు కుమార్ (గోప్యత కోసం పేరు మార్చబడినది) . చిన్న కుటుంబం... పెద్ద బాధ్యతలు... ఎన్నో ఆశలు. కుటుంబానికి అండగా నిలవాలని, తల్లిదండ్రుల కష్టాలు తీరాలని అనేక కలలతో 2019లో సౌదీ అరేబియాకు వెళ్లాడు. డ్రైవర్గా పని చేస్తూ ఇంటికి ఆదాయ వనరుగా మారాడు. కుమార్ సంపాదనపైనే ఆ కుటుంబం ఆధారపడి జీవించేది. కానీ విధి అతని జీవితాన్ని ఒక్కసారిగా మార్చేసింది. సౌదీ అరేబియాలోని నజ్రాన్ ప్రాంతంలో పని చేస్తున్న సమయంలో జరిగిన ఓ దురదృష్టకర రోడ్డు ప్రమాదంలో ఒక బంగ్లాదేశ్ పౌరుడు మృతి చెందాడు. ఆ ఘటన అనంతరం స్థానిక పోలీసులు కుమార్ను అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. అప్పటి


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్లైన్
+91 863 2340678
+91 85000 27678

నుంచి అతని జీవితం చీకటిలో మునిగిపోయింది.

మొదట్లో కుమార్ పరిస్థితి గురించి కుటుంబానికి ఎటువంటి సమాచారం లేదు. రోజులు.. నెలలు... గడిచిపోయాయి. "మా బిడ్డ నుంచి ఒక్క ఫోన్ కాల్ వస్తుందేమో" అని తండ్రి నాగేశ్వరరావు ప్రతిరోజూ ఎదురుచూశాడు. చివరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని APNRT Society మరియు భారత కాన్సులేట్ సహకారంతో కుమార్ నజ్రాన్ జైలులో ఉన్నాడని సంగతి కుటుంబానికి తెలిసింది. తర్వాత వచ్చిన సమాచారం కుటుంబాన్ని మరింత కుంగదీసింది. సౌదీ కోర్టు తీర్పు ప్రకారం, మృతుడి కుటుంబానికి SAR 2,25,000 (భారత కరెన్సీలో దాదాపు రూ.50 లక్షలకు పైగా) నష్ట పరిహారం చెల్లించిన తరువాత మాత్రమే కుమార్ విడుదలకు అవకాశం ఉందని సౌదీ అధికారులు తెలిపారు. కానీ అతని కుటుంబం ఆర్థికంగా ఎంతో వెనుకబడినది. అతనే కుటుంబానికి ఆధారం. ఇంత భారీ మొత్తాన్ని సమకూర్చడం వారికి అసాధ్యం. అయినప్పటికీ తండ్రి ఆశ వదల్లేదు. తన కొడుకు తిరిగి ఇంటికి రావాలనే ఒక్క ఆశతో బంగ్లాదేశ్లోని మృతుని కుటుంబంతో సంప్రదింపులు కొనసాగిస్తున్నారు. తమ కుటుంబ పరిస్థితిని వివరిస్తూ, జీవ ఒక్కరే కుటుంబ పోషణ బాధ్యత వహిస్తున్నాడని, కనీసం మానవతా దృక్పథంతో క్షమాభిక్ష ప్రసాదించాలని వేడుకుంటున్నారు. ప్రస్తుతం జెడ్డాలోని సామాజిక కార్యకర్తల సహకారంతో చర్చలు కొనసాగుతున్నాయి. సమాచారం ప్రకారం, మృతుని కుటుంబం కనీసం రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని కోరుతోంది. ఇప్పటికే నాలుగేళ్లకు పైగా జీవ జైలులోనే ఉన్నాడు. ఇంట్లో తల్లిదండ్రుల కళ్లలో ఒక్కటే ఆశ. "మా బిడ్డ మళ్లీ ఇంటి ముంగిట కనిపించాలి అని". ఈ సంఘటన క్రిమినల్ కేసు పరిధిలో ఉండటంతో ప్రభుత్వానికి కొన్ని చట్టపరమైన పరిమితులు ఉన్నాయి. అయినప్పటికీ భారత కాన్సులేట్, APNRT Society మరియు సంబంధిత అధికారులు మానవతా దృక్పథంతో సాధ్యమైన సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తున్నారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరు ఆయా దేశాల్లోని చట్టాలు, నేరాలకు సంబంధించిన విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ఎన్నో ఆశలు కలిగి ఉండే కుటుంబ సభ్యులను నిరాశకు గురి చేయకుండా నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని APNRT Society ప్రతి తెలుగు వారికి విజ్ఞప్తి చేస్తుంది. ఒక తండ్రి కన్నీరు ఆగాలి.ఒక తల్లి ఎదురు చూపులకు ముగింపు రావాలి.ఒక తెలుగు యువకుడు మళ్లీ తన నేలపై అడుగుపెట్టాలి.అతను తిరిగి భారతదేశానికి క్షేమంగా రావాలని మనం గట్టిగా సంకల్పం చేద్దాం. మన సంకల్పం ఆ కుటుంబ వ్యథను తీర్చగలదు.




# ఉద్యోగులు - పనితీరు

ప్రపంచ వ్యాప్తంగా నివసిస్తున్న తెలుగు వారిలో చాలా మంది ఆయా ప్రాంతాల్లోని కేవలం ప్రైవేట్ కంపెనీలలోనే కాక స్థానిక ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్నవారు అనేకమంది వున్నారు. ఆయా ప్రాంతాలలోని చట్టాలను అనుసరించి వాటికి అనుగుణంగా పని చేసేందుకు కావలసిన మెళకువలు ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలి. ప్రపంచంలోని అనేక దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు చిన్నాభిన్నమై ప్రజల జీవన ప్రమాణాలు తగ్గిపోతున్నాయి. ప్రతి దేశంలోనూ, నిరుద్యోగం ఎక్కువై వివిధ ప్రైవేట్ కంపెనీల్లో తక్కువ జీతభత్యాలకే తాత్కాలిక ఉద్యోగం చేస్తున్న అనేకమందిని చూస్తూనే ఉన్నాం. బాధ్యతగా పనిచేసి పనిచేస్తున్న సంస్థకు తద్వారా సమాజానికి సేవ చేయడమే ఉద్యోగుల లక్ష్యం కావాలి. సోదర మానవ సేవలో శరీరాలు శిధిలమై నశించేవారు ధన్యులు అన్న వివేకానందుని ఉపదేశానుసారం పనిచేయాలే తప్ప కేవలం జీతభత్యాలే లక్ష్యం కాకూడదు. ఇతరులనుండి ఏమి ఆశించకుండా పనిచేయడమే కర్మయోగం. ఈ క్రమంలో ప్రతి ఉద్యోగి తన మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడంలో శ్రద్ధ చూపాలి. కార్యాలయంలోని ప్రతి ఒక్కరు సక్రమంగా పనిచేస్తేనే వ్యవస్థ ఉద్దేశ్యాలు నెరవేరుతాయి.

నేనొక్కడినే బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తున్నాననుకుంటే సరిపోదు. మిగిలిన అందరూ సక్రమంగా పనిచేసే విధంగా చూడాలి. వారికి కావలసిన సహాయ సహకారాలు అందించాలి. క్రింది స్థాయి ఉద్యోగుల పట్ల సానుభూతి కలిగివుండి వారి అవసరాలు తీర్చడంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలి.

కార్యాలయాల్లోని వివిధ స్థాయి ఉద్యోగులు ఏదో ఒక సందర్భంలో అధికారుల్ని తప్పుగా అర్థం చేసుకొని వారి పట్ల వ్యతిరేక అభిప్రాయం కలిగి ఉండటం తద్వారా మానసిక క్షోభకు గురవడం జరుగుతుంది. ఇది కేవలం వ్యక్తిగతంతో సరిపోక కార్యాలయ పనితీరుపై విశేష ప్రభావం చూపించే అవకాశం ఉంది. అనేక బాధ్యతలతో సతమతమయ్యే అధికారులు ఒక్కోసారి క్రింది స్థాయి ఉద్యోగులపై చిరాకు పడితే దాన్ని అర్థం చేసుకుని ఆమోదించాలే తప్ప కోపం పెంచుకోకూడదు.
జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలకు పరిష్కారం మన భారతీయ వాఙ్మయంలోనే ఇమిడియుంది. రాజు పట్ల సేవకులు ఏ విధమైన ప్రవర్తన



కలిగివుండాలనేది మహాభారత గ్రంథంలోని విరాటపర్వము చదివితే అర్థమవుతుంది. అందులో దౌమ్యుడు పాండవులకు ఉద్భోధ చేస్తూ అనేక సూచనలు చేస్తాడు. మన కార్యాలయంలో పై అధికారే మనకు రాజు. దౌమ్యుడు చేసిన సూచనలు పై అధికారులతో మనం ఏ విధంగా వ్యవహరించాలో నిర్దేశిస్తున్నాయి.

- అనుమతితోనే అధికారుల గదిలోకి ప్రవేశించడం, తగిన పరిస్థితి ఏర్పడిన తరువాతే అవసరమైన విషయాలు చర్చించడం చేయాలి.
- అధికారులు తనతో చనువుగా వ్యవహరిస్తున్నాదాన్ని అవకాశంగా భావించి ఇబ్బంది కలిగించే పనులు చేయకూడదు.
- అధికారితో సమానంగా మాట్లాడడం, అనుమతి లేకుండా ఆయన ప్రయాణించే వాహనంలో కూర్చోవడం చేయరాదు.
- ఆయన చేష్టలను అనుకరించకూడదు అలాగే ధరించే దుస్తులకు సమానంగా లేదా ఎక్కువ ఖరీదయ్యే వాటిని ధరించకూడదు.
- అడిగితే తప్ప సూచనలివ్వకూడదు. ఏ పని లేనప్పుడు అధికారి ముందుకు వెళ్లకుండా ఉండడమే మంచిది.
- తన సామర్థ్యం తెలుసుకొని చేయగల పనులందే నిమగ్నమవ్వాలి కానీ చేయలేని పనులను నెత్తిన వేసుకుంటే బాధపడాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి.
- అధికారులకు సన్నిహితంగా ఉండే వారి దగ్గర ఎటువంటి కామెంట్లు చేయకుండా వారితో జాగ్రత్తగా వ్యవహరించాలి.
- అధికారి దగ్గర పూర్తిగా మౌనంగా ఉండడం కానీ ఆర్భాటంగా మాట్లాడడం కానీ చేయకూడదు.
- సమావేశాలలో అభిముఖంగా కూర్చోకుండా ఆయనకు కనబడే విధంగా ప్రక్కలకు కూర్చొని ఆయన ఆదేశాల పట్ల జాగరూకతతో వ్యవహరించాలి.
- కార్యాలయ లేదా అధికారికి సంబంధించిన రహస్యాలు బహిర్గతం చేయకూడదు. అధికారికి వ్యతిరేకంగా వినిపించిన కామెంట్లు ఏవైనా విజ్ఞతతో వ్యవహరించి అవసరమైన మేరకే ఆయన చెవిన వేయాలి.
- అధికారి ప్రశంసలకు మురిసిపోక, అవమానాలకు కృంగిపోక తనపని తాను చేయడం మేలు.
- అధికారి నిర్ణయాలు ముందే తెలిసినా వాటి అమలుకు ముందే బహిర్గతం చేయకూడదు.
- కార్యాలయ పనివేళలు ముగిసినా అధికారి అప్పగించిన అత్యవసర పనుల నిమిత్తం విసుగు లేకుండా పనిచేయాలి.
- అధికారికి సంబంధించి వివిధ వస్తువులు, ధనం పట్ల అలాగే ప్రభుత్వ ధనం పట్ల సంగ్రహ బుద్ధి ఉండకూడదు.
- సమావేశాల్లో పెద్దగా ఆవులించడం, నవ్వడం, తుమ్మడం తప్పు. అధికారికి వ్యతిరేకంగా వ్యవహరించే వారితో మిత్రత్వం పనికిరాదు.

ఉద్యోగి పనితీరు కేవలం కార్యాలయానికే పరిమితం కాదు. కార్యాలయ బయట ప్రవర్తనకూడా సంస్థ విశ్వాసానికి కారణమవుతుంది. నిర్దేశించిన రూల్స్ ననుసరించి తన ప్రవర్తన సరిదిద్దుకోవాలి. సోషల్ మీడియా పోస్టుల విషయంలోనూ, వాట్సాప్ గ్రూపుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. కార్యాలయాన్ని బాధ్యతల నిర్వహణకే ఉపయోగించాలి కానీ పార్టీలకు, ఇతర కార్యక్రమాలకు వినియోగించకూడదు. కార్యాలయంలో పనిచేసే మహిళా ఉద్యోగులతో సోదరభావంతో మెలగాలి. ఉద్యోగి పట్ల సాధారణ ప్రజలకున్న సానుకూల అభిప్రాయాన్ని దృష్టిలో ఉంచుకొని దానిని నిలబెట్టుకునేందుకు కృషి చేయాలి. విద్యార్థిలా నిరంతరం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తన పనితీరుతో పాటు ప్రవర్తన మార్చుకుంటేనే తామరాకును నీటిబొట్లు అంటని రీతిగా ఏ విధమైన ఇబ్బందులకు గురి కాకుండాఉద్యోగి తన సర్వీసును పూర్తి చేసి విశ్రాంత జీవితం హాయిగా గడపవచ్చు.

# నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు



ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు యువత భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న కీలక శక్తిగా మారుతున్నాయి. నేటి ఉద్యోగ ప్రపంచంలో కేవలం డిగ్రీ సరిపోదు; సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రాక్టికల్ అనుభవం వంటి అంశాలకు ఎక్కువ ప్రాధాన్యం పెరిగింది. ఈ అవసరాలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువతను ఉద్యోగాలకు సిద్ధం చేసేలా విస్తృత స్థాయిలో Skill Development కార్యక్రమాలను అమలు చేస్తోంది.2026 మే నెలలో రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ రంగంలో కీలక ముందడుగులు పడాయి. ముఖ్యంగా Oracle సంస్థతో APSSDC కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా 4 లక్షల మంది యువతకు Oracle Cloud, AI, Cloud Security వంటి cutting-edge టెక్నాలజీలలో ఉచిత శిక్షణ అందించనున్నారు.

ఈ సందర్భంగా Nara Lokesh మాట్లాడుతూ, “భవిష్యత్తు AI మరియు టెక్నాలజీ ఆధారంగా మారుతోంది. ప్రపంచ స్థాయి నైపుణ్యాలతో ఆంధ్రప్రదేశ్ యువతను గ్లోబల్ ఉద్యోగాలకు సిద్ధం చేయడమే మా లక్ష్యం” అని పేర్కొన్నారు.అలాగే గుంటూరులోని Vignan's Foundation for Science, Technology and Researchలో NSE Skill Development Centre ఏర్పాటు చేయడం ద్వారా ఫైనాన్స్, ఫిన్టెక్ రంగాల్లో కొత్త అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. AI, Apprenticeships, Industry-ready Education వంటి Future-Ready Skills పై ప్రత్యేక దృష్టి పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఒక “Skill Hub”గా తీర్చిదిద్దే దిశగా వేగంగా ముందుకు సాగుతోంది.


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678




విదేశాల్లో నివసిస్తున్న ఆంధ్రప్రదేశ్ NRIsకి తమ స్వస్థలాల్లో ఉన్న భూములు, ఆస్తులపై వివాదాలు ఎదురవుతుంటాయి. ఈ సమస్యలను పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన APNRTS కీలక పాత్ర పోషిస్తోంది.

NRIs ఎదుర్కొనే సాధారణ భూవివాదాలు సాధారణంగా ప్రవాసులు విదేశాల్లో ఉండటంతో వారి ఆస్తులపై అక్రమ ఆక్రమణలు, నకిలీ పత్రాలతో భూముల హక్కుల మార్పిడి, కుటుంబ సభ్యుల మధ్య ఆస్తి తగాదాలు,రికార్డుల లోపాలు (Adangal, 1B, Pattadar Passbook issues) తదితరాలు.

## APNRTS తీసుకుంటున్న చర్యలు;

ఫిర్యాదుల స్వీకరణ NRIs online portal ద్వారా ఫిర్యాదు నమోదు చేయవచ్చు. Toll-free helpline ద్వారా కూడా సమస్యలు తెలియజేయవచ్చు. మెయిల్ ద్వారా లేదా NRI సెల్ కి కాల్ చేయడం ద్వారా కూడా ఫిర్యాదు నమోదు చేయవచ్చు.

- జిల్లా స్థాయి సమన్వయం : కలెక్టర్ కార్యాలయం, రెవెన్యూ శాఖతో కలిసి కేసులను పరిశీలిస్తుంది. స్థానిక అధికారులతో సమన్వయం చేస్తుంది. అధికారులతో సమన్వయము తో భూమి రికార్డులు (MeeBhoomi data) పరిశీలన చేయించడం, ownership clarity తీసుకురావడం జరుగుతుంది.
- లీగల్ సపోర్ట్ : న్యాయ సలహాలు అందించడం, అవసరమైతే న్యాయవాదుల ద్వారా సహాయం

NRI కేసులకు ప్రాధాన్యత, త్వరితగతిన విచారణ & పరిష్కారం అయ్యేలా చూడడం.

ప్రత్యేక సదుపాయాలు

- NRI grievance cell
- Dedicated officers for NRI issues
- Online tracking system

## NRIs కి సూచనలు

- భూమి పత్రాలు సురక్షితంగా ఉంచుకోవాలి
- Power of Attorney ఇచ్చేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలి
- రెగ్యులర్‌గా land records చెక్ చేయాలి
- అధికారిక మార్గాల్లోనే ఫిర్యాదు చేయాలి

పాత రికార్డులలో లోపాల వల్ల , కోర్టు కేసుల పరిష్కారంలో జాప్యం వల్ల, స్థానిక స్థాయిలో అవినీతి వల్ల కొన్ని సమస్యల పరిష్కారంలో సమయం పడుతోంది.

APNRTS ద్వారా భూవివాదాల పరిష్కారం NRIsకి ఒక పెద్ద ఉపశమనం. ప్రభుత్వ సహకారంతో, సరైన విధానాలతో ఈ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి.

## ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ

# మైగ్రెంట్ రిసోర్స్ సెంటర్ (MRC)

### APNRT సొసైటీ 24/7 హెల్ప్‌లైన్ – ఏప్రిల్ 2026 అప్డేట్



ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) యొక్క 24/7 హెల్ప్‌లైన్ సంస్థకు ముఖచిత్రంలా పనిచేస్తూ, సంవత్సరానికి 365 రోజులు, 24 గంటలు నిరంతరం అందుబాటులో ఉంటుంది. ఈ హెల్ప్‌లైన్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రవాసులు (NRTs) యొక్క సమస్యలను పరిష్కరించడం, వారి అవసరాలను తీర్చడం, అవసరమైనప్పుడు సలహాలు మరియు సూచనలు ఇవ్వడం జరుగుతుంది. సగటున ప్రతి నెల 2,500కు పైగా కాల్స్ అందుకుంటూ, CRM మరియు WhatsApp కాల్స్ సహా సేవలు అందిస్తోంది.

ఏప్రిల్ 2026 నెలలో, NRTల అవసరాలను తీర్చడానికి మొత్తం 2,272 కాల్స్ హెల్ప్‌లైన్ సిబ్బంది అటెండ్ చేశారు.

| | | |
|---|---|---|
| **మొత్తం కాల్స్:** | | **2,272** |
| **ఇన్‌కమింగ్ కాల్స్** | : | **904** |
| **అవుట్‌బౌండ్ కాల్స్** | : | **567** |
| **వాట్సాప్ కాల్స్** | : | **801** |

MRC ఫిర్యాదులు (Grievances) –ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) హెల్ప్‌లైన్ ద్వారా ప్రతి నెల సగటున 19కు పైగా ఫిర్యాదులు అందుతుంటాయి. ఈ ఫిర్యాదులు ప్రధానంగా ఇబ్బందుల్లో ఉన్న NRT మైగ్రెంట్స్, వారి కుటుంబ సభ్యులు, ప్రభుత్వ విభాగాలు, ప్రజాప్రతినిధులు, జిల్లా పరిపాలన అధికారుల నుండి వస్తాయి. "MRC Grievances" అనేది APNRTS అందించే ఉచిత సేవ. ఇది ఇబ్బందుల్లో ఉన్న మైగ్రెంట్స్ మరియు వారి కుటుంబాలకు సహాయం చేయడానికి రూపొందించబడింది.

### పరిష్కార విధానం

ఫిర్యాదు స్వభావాన్ని బట్టి మైగ్రెంట్ ఉన్న దేశంలోని భారత రాయబార కార్యాలయానికి (Embassy of India) అధికారిక లేఖ/ఈమెయిల్ పంపబడుతుంది. కేసు వివరాలు తెలియజేసి, ప్రస్తుత పరిస్థితి తెలుసుకొని, అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటారు. ముఖ్యంగా వ్యక్తిని సురక్షితంగా భారతదేశానికి తిరిగి తీసుకురావడం (Repatriation) పై దృష్టి ఉంటుంది. ఏప్రిల్ 2026 నెలలో మొత్తం 20 వివిధ MRC ఫిర్యాదులు అందాయి. వాటి ప్రస్తుత స్థితి (status) ప్రకారం తగిన చర్యలు కొనసాగుతున్నాయి. MRC ఫిర్యాదు సేవలు విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలుగు మైగ్రెంట్స్‌కు ఒక అత్యంత కీలక సహాయక వ్యవస్థగా నిలుస్తున్నాయి.

### MRC ఫిర్యాదులు వివరాలు — ఏప్రిల్ 2026:

| | |
|---|---|
| **స్వదేశానికి పంపించడం (Repatriation)** | **- 12** |
| **మృతదేహాల రవాణా** | **- 8** |

ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) విదేశాల్లో మరణించిన మైగ్రెంట్ల మృతదేహాలను లేదా అత్యంత తీవ్ర అనారోగ్యంతో ఉన్న స్ట్రెచర్‌పై ప్రయాణించాల్సిన రోగులను విమానాశ్రయం నుండి వారి స్వగ్రామం లేదా నివాస ప్రాంతానికి తరలించేందుకు ఉచిత అంబులెన్స్ సేవను అందిస్తోంది. ఈ సేవ ద్వారా బాధిత కుటుంబాలకు అత్యవసర సమయంలో సహాయం అందిస్తూ, మృతదేహాలను గౌరవప్రదంగా ఇంటికి చేర్చే బాధ్యతను సంస్థ తీసుకుంటోంది. ఏప్రిల్ 2026 నెలలో APNRTS మొత్తం 21 ఉచిత అంబులెన్స్ సేవలను అందించింది.


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

# ప్రవాసాంధ్రులకు ప్రముఖ దేవాలయాల్లో ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు



ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) అందిస్తున్న టెంపుల్ ట్రావెల్ సేవ ద్వారా విదేశాల్లో నివసించే తెలుగు ప్రవాసులు (NRTs) తమ సెలవుల్లో స్వదేశానికి వచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోని పవిత్ర తీర్థక్షేత్రాలను దర్శించేందుకు ప్రత్యేక సహాయం అందించబడుతుంది. ఈ సేవలో భాగంగా రాష్ట్రంలోని ప్రముఖ 8 దేవాలయాలకు VIP దర్శనం సౌకర్యం మరియు వసతి ఏర్పాట్లు కల్పించబడుతున్నాయి. ఈ సేవ ద్వారా భక్తులు సౌకర్యవంతంగా మరియు ఆధ్యాత్మికంగా తమ యాత్రను పూర్తిచేసుకునేలా సహకారం అందుతోంది. ఏప్రిల్ 2026 నెలలో మొత్తం 561 మంది NRTలు మరియు వారి కుటుంబ సభ్యులు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ దేవాలయాలలో, ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానం (TTD) సహా, దర్శనాలు పొందారు. ఈ విధంగా APNRTS టెంపుల్ ట్రావెల్ సేవ ప్రవాస తెలుగు ప్రజలకు ఆధ్యాత్మిక అనుభూతిని మరింత సులభ తరం చేస్తోంది.

APNRTS అందిస్తున్న టెంపుల్ ట్రావెల్ సేవల ద్వారా దర్శనం చేసుకున్న తెలుగు ప్రవాసులకు (NRTs), శ్రీ వేంకటేశ్వర స్వామివారి హుండీ నుండి తీసిన పవిత్ర నాణేలను స్వామివారి పాదాల వద్ద ఉంచి ఆశీర్వదించి అందజేయడం జరుగుతోంది. ఈ పవిత్ర నాణేలను మీ శుభకార్యాలు, ప్రత్యేక సందర్భాలు మరియు ఆధ్యాత్మిక వేడుకలను మరింత మంగళమయంగా మార్చేందుకు APNRTS ప్రత్యేకంగా అందిస్తోంది. వివాహాలు, గృహప్రవేశాలు, పుట్టినరోజులు, నామకరణాలు మరియు ఇతర శుభ సందర్భాలలో భక్తి భావంతో, దైవ ఆశీస్సులతో ఈ పవిత్ర నాణేలను బహుమతిగా అందించండి.

విదేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రవాసులు అత్యవసర పరిస్థితుల్లో ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా లేదా సహాయం అవసరమైనా, దయచేసి క్రింది నంబర్లను సంప్రదించవలసిందిగా కోరుతున్నాము: 0863-2340678, 8500027678.

NRT
AP Non Resident Telugu Society



# ‖Srivari Blessings‖
## for Your Special Occasions

APNRTS is offering sacred coins collected from Srivari Hundi to Telugu people living abroad. Purchase these sacred coins today and use them in your auspicious occasions.

**New Born | Education | Marriages | New Business | House Warming**

**Kits**



**₹1000**



**₹2000**

Sacred coins are available at

**Tirumala or the APNRTS office (Tadepalli)**

24/7 Helpline

**Register with APNRTS today. For more details, contact:**

+91 8632340678 | +91 8500027678 | support@apnrts.com | www.apnrts.ap.gov.in




ప్రపంచవ్యాప్తంగా బౌద్ధమతాన్ని అనుసరించే భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పర్వదినం Buddha Purnima. ఈ రోజు బౌద్ధమత స్థాపకుడు Gautama Buddha జననం, బోధి సాధన (జ్ఞానోదయం), మహాపరినిర్వాణంl మూడు ఘట్టాలు జరిగిన పవిత్ర దినంగా భావిస్తారు. అందువల్ల దీనిని "త్రివిధ పర్వదినం"గా కూడా పిలుస్తారు.ప్రపంచవ్యాప్తంగా మే 1 వ తేదిన ప్రజలు జరుపుకోనున్నారు.

గౌతమ బుద్ధుని జీవితం గౌతమ బుద్ధుడు క్రీస్తుపూర్వం 623లో లుంబినిలో జన్మించారు. ఆయన అసలు పేరు సిద్ధార్థుడు. రాజకుమారుడిగా సుఖసౌకర్యాలతో జీవించిన ఆయన, జీవితంలోని దుఃఖాలను చూసి విరక్తి చెంది సత్యాన్వేషణకు బయలుదేరారు. ఎన్నో సంవత్సరాల తపస్సు తరువాత బోధగయలో జ్ఞానోదయం పొందారు. అప్పటి నుంచి "బుద్ధుడు"గా ప్రసిద్ధి చెందారు.

బుద్ధుడు మానవ జీవితానికి మార్గదర్శకమైన ఎన్నో సూత్రాలను చెప్పారు. అష్టాంగ మార్గం (Eightfold Path), చతురార్య సత్యాలు (Four Noble Truths), మధ్యమ మార్గం (Middle Path) వాటిలో ముఖ్యమైనవి. ఈ బోధనలు మనిషి జీవితాన్ని శాంతియుతంగా, ధర్మబద్ధంగా గడపడానికి సహాయపడతాయి.

## బుద్ధ పూర్ణిమ ప్రాముఖ్యత :

బుద్ధ పూర్ణిమ రోజు భక్తులు ఆలయాలకు వెళ్లి బుద్ధుని విగ్రహాలకు పూజలు చేస్తారు. ధ్యానం, ప్రార్థనలు నిర్వహిస్తారు. పేదలకు అన్నదానం, దానం చేయడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. బౌద్ధ విహారాలు దీపాలతో అలంకరించబడతాయి.

భారతదేశంలోని ముఖ్య బౌద్ధ క్షేత్రాలలో ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు. ముఖ్యంగా బోధ్గయ, సారనాథ్, కుశీనగర్ అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని Amaravati Stupa వంటి ప్రదేశాల్లో కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## బుద్ధుని సందేశం — నేటి సమాజానికి మార్గదర్శకం

బుద్ధుడు చెప్పిన "అహింస", "కరుణ", "సత్యం" వంటి విలువలు నేటి సమాజంలో అత్యంత అవసరం. హింస, ద్వేషం పెరుగుతున్న ఈ కాలంలో బుద్ధుని బోధనలు మనిషికి శాంతి, సౌఖ్యం అందించగలవు. బుద్ధ పూర్ణిమ కేవలం ఒక పండుగ మాత్రమే కాదు— మనిషి జీవితాన్ని సత్యమార్గంలో నడిపించే మహత్తర సందేశం. గౌతమ బుద్ధుని ఆలోచనలు, బోధనలు ప్రపంచానికి ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తాయి. ఈ పర్వదినం ద్వారా మనం కూడా శాంతి, ప్రేమ, కరుణతో జీవించాలని సంకల్పిద్దాం.

# ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ కూచిపూడి నర్తకులు - సాంస్కృతిక వారసత్వానికి అద్దం

ఆంధ్రప్రదేశ్ గర్వకారణమైన Kuchipudi నృత్యం భారతీయ శాస్త్రీయ కళలలో ఒక అగ్రగణ్య స్థానం సంపాదించుకుంది. నృత్యం, నాట్యం, సంగీతం కలయికగా ఉన్న ఈ కళారూపం ప్రపంచవ్యాప్తంగా తెలుగు సంస్కృతిని ప్రతిబింబిస్తోంది. ఈ మహోన్నత కళను అభివృద్ధి చేసి, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ కూచిపూడి నర్తకులు విశేషంగా గుర్తించదగ్గవారు.

కూచిపూడి నృత్యాన్ని ఆధునిక రూపంలో ప్రపంచానికి పరిచయం చేసిన మహాగురు Vempati Chinna Satyam. ఆయన రూపొందించిన నృత్యనాటికలు, శిక్షణా విధానం ఈ కళకు కొత్త దిశను చూపాయి. అలాగే ఆయన శిష్యురాలు Sobha Naidu కూచిపూడి నృత్యానికి అపారమైన ఖ్యాతిని తెచ్చారు. ముఖ్యంగా భామాకలాపంలో ఆమె సత్యభామ పాత్రకు ప్రేక్షకులు మంత్రముగ్ధులయ్యారు.



ప్రపంచవ్యాప్తంగా కూచిపూడిని విస్తరించిన మరో ప్రముఖ జంట Raja Reddy మరియు Radha Reddy. వీరు అనేక దేశాల్లో ప్రదర్శనలు ఇచ్చి, కూచిపూడి నృత్యాన్ని అంతర్జాతీయ వేదికలపై నిలబెట్టారు. అదే విధంగా Yamini Krishnamurthy కూచిపూడి మరియు భారతనాట్యం రెండింటిలోనూ తన ప్రతిభను చాటుకుని శాస్త్రీయ నృత్య రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందారు.

సంప్రదాయ కూచిపూడి శైలిని నిలబెట్టిన మహానటుడు Vedantam Satyanarayana Sarma. స్త్రీ వేషాలలో ఆయన చూపిన అభినయం అత్యంత ప్రసిద్ధి చెందింది. అలాగే దేవదాసి సంప్రదాయాన్ని పునరుద్ధరించడంలో Swapnasundari విశేష కృషి చేశారు.

సంప్రదాయాన్ని గురుకుల విధానంలో కొనసాగించిన Pasumarthy Rattaiah Sarma కూచిపూడి కళను భవిష్యత్తు తరాలకు అందించారు. ఇక ఆధునిక కాలంలో Alekhya Punjala, Bhavana Reddy మరియు Sandhya Raju వంటి కళాకారులు కూచిపూడి నృత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా చేస్తున్నారు.

ఈ కళాకారుల కృషి వల్ల కూచిపూడి నృత్యం కేవలం ఒక కళగా కాకుండా తెలుగు సంస్కృతికి ప్రతీకగా నిలిచింది. సంప్రదాయం, సృజనాత్మకత, భక్తి—all కలిసి ఉన్న ఈ నృత్యరూపం భవిష్యత్తులో కూడా మరింత విస్తరించాలని ఆశిద్దాం.

కూచిపూడి నృత్యం మన సంస్కృతికి సజీవమైన ప్రతిరూపం. ఈ కళను కాపాడటం, అభివృద్ధి చేయటం ప్రతి ఒక్కరి బాధ్యత.

# పూతరేకులు

ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ వంటకాలలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న మిఠాయిలలో "పూతరేకులు" ఒకటి. పలుచటి కాగితం లాంటి పొరలు, లోపల నెయ్యి–పంచదార లేదా బెల్లం మిశ్రమంతో తయారయ్యే ఈ స్వీట్, రుచితో పాటు తన ప్రత్యేకతతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ముఖ్యంగా Atreyapuram పూతరేకులకు ప్రసిద్ధి.

## ప్రత్యేకత

పూతరేకుల చరిత్ర దాదాపు కొన్ని శతాబ్దాలనాటి. గ్రామీణ మహిళలు చేతితో తయారు చేసిన ఈ మిఠాయి, నైపుణ్యానికి ప్రతీక. "పూత" అంటే పూత/ పొర, "రేకులు" అంటే పలుచటి షీట్లు–అంటే పలుచటి పొరలతో తయారయ్యే మిఠాయి.



## ఈ మిఠాయి ప్రత్యేకతలు:

- కాగితం లాంటి పలుచటి పొర
- నెయ్యి, పంచదార లేదా బెల్లం ఫిల్లింగ్
- నోట్లో కరిగిపోయే మృదుత్వం

## పండుగలు & సంస్కృతిలో ప్రాముఖ్యత

పూతరేకులు వివాహాలు, పండుగలు, శుభకార్యాలలో తప్పనిసరిగా వడ్డించే సంప్రదాయ మిఠాయి. సంక్రాంతి, దీపావళి వంటి పండుగల్లో ఇవి ప్రత్యేకంగా తయారు చేస్తారు.

## కావలసిన పదార్థాలు:

- బియ్యం (నానబెట్టినవి)
- నెయ్యి (Ghee)
- పంచదార పొడి / బెల్లం పొడి
- డ్రైఫ్రూట్స్ (ఐచ్ఛికం)

## తయారీ విధానం :

బియ్యాన్ని 6 – 8 గంటలు నానబెట్టి, మిక్సీలో మెత్తగా పేస్ట్ చేయాలి. ఈ పిండిని పలుచగా ద్రవంగా కలపాలి. ప్రత్యేకంగా మట్టి కుండ (pot)ని వేడి చేసి, పైభాగంపై బియ్యం పిండిని పలుచగా పూయాలి. వెంటనే అది పలుచటి పొరగా ఎండిపోతుంది. ఆ పొరను జాగ్రత్తగా తీసేయాలి. తీసిన పొరపై నెయ్యి రాసి, పంచదార లేదా బెల్లం పొడి చల్లాలి. ఆ షీట్‌ను మడతపెట్టి రోల్ చేయాలి. రెడీ అయిన పూతరేకులను గాలి తగలకుండా భద్రపరచాలి. పూత చాలా పలుచగా ఉండాలి. వేడి సరైన స్థాయిలో ఉండాలి. మడత వేసేటప్పుడు చిట్లకుండా జాగ్రత్త వహించాలి.

# విదేశాలకు వెళ్తున్నారా..?

» మీ ప్రయాణ టికెట్‌తో పాటు.. మీ రక్షణకు APNRTS సభ్యత్వం తప్పనిసరి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాస తెలుగు వారికి అధికారిక సేవలు అందిస్తున్న సంస్థ గౌరవ ముఖ్యమంత్రి Nara Chandrababu Naidu, ఉప ముఖ్యమంత్రి Pawan Kalyan, మంత్రి Nara Lokesh, మంత్రి Kondapalli Srinivas మరియు ప్రభుత్వ సలహాదారు (ఎన్ఆర్ఐ వ్యవహారాలు) & APNRTS అధ్యక్షులు Dr. Ravikumar Vemuru మార్గదర్శకత్వంలో సంస్థ పనిచేస్తోంది.

## APNRTS సభ్యత్వం ఎందుకు తీసుకోవాలి?

- విదేశాల్లో అధికారిక ప్రభుత్వ అండ
- అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం
- సమస్యల సమయంలో సరైన మార్గదర్శకత్వం
- భారత ఎంబసీలు మరియు అధికారులతో సమన్వయం
- కుటుంబ సభ్యులకు భరోసా
- సురక్షిత వలసపై అవగాహన
- నకిలీ ఏజెంట్లు, ఉద్యోగ మోసాల నుండి రక్షణ
- లీగల్ మరియు డాక్యుమెంటేషన్ సహాయం
- వైద్య మరియు ప్రయాణ అత్యవసర పరిస్థితుల్లో సహకారం

అధికారుల ప్రకారం, APNRTS సభ్యత్వం కేవలం రిజిస్ట్రేషన్ మాత్రమే కాదు... ప్రతి ప్రవాస తెలుగు వ్యక్తికి ఒక రక్షణ కవచం.

## సురక్షిత వలసపై అవగాహన

యువతలో సురక్షిత వలసపై అవగాహన కల్పించేందుకు APNRTS నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తోంది. సరైన ధృవీకరణ లేకుండా నకిలీ ఏజెంట్లు లేదా ఫేక్ ఉద్యోగ అవకాశాలను నమ్మవద్దని చెబుతోంది.

## విదేశాలకు వెళ్లే ముందు తప్పనిసరిగా ఈ విషయాలు ధృవీకరించు కోవాల్సిన విషయాలు

- రిక్రూట్మెంట్ ఏజెన్సీలు
- ఉద్యోగ ఒప్పందాలు
- వీసా కేటగిరీలు
- జీత వివరాలు
- కంపెనీ నిజస్వరూపం
- APNRTS సభ్యత్వం – సురక్షిత వలసకు భరోసా
- కుటుంబ సభ్యులకు సమాచార వారధిగా ఉంటుంది
- విదేశాలకు వెళ్లే ముందు రిజిస్ట్రేషన్ ప్రాముఖ్యత

చాలామంది విదేశాల్లో సమస్యలు ఎదురైన తర్వాతే APNRTS సభ్యత్వం విలువను గుర్తిస్తున్నారు. అందువల్ల ఉద్యోగం, విద్య, వ్యాపారం లేదా ఇతర అవసరాల కోసం విదేశాలకు వెళ్లే ప్రతి ఒక్కరూ ముందుగానే APNRTS సభ్యత్వం తీసుకుంటే మేలు. APNRTS సభ్యత్వం విదేశాల్లో ఉన్న వ్యక్తులకు మాత్రమే కాకుండా, వారి కుటుంబ సభ్యులకు కూడా ఒక భరోసాగా నిలుస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో సమాచారం, మార్గదర్శకత్వం మరియు అవసరమైన సహాయం అందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.

## NRI పోలీస్ సిస్టమ్ సహాయం

NRI పోలీస్ సిస్టమ్ ద్వారా విదేశాల్లో ఉన్న తెలుగు వారికి భద్రత, సహాయం మరియు సమస్యల త్వరిత పరిష్కారం అందిస్తోంది APNRTS. మోసాలు, ఉద్యోగ వివాదాలు మరియు ఇతర సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తోంది.

**- నాగేంద్రబాబు అక్కిలి,**
APNRTS, డైరెక్టర్, ఆపరేషన్స్ & సర్వీసెస్


info@apnrts.com /APNRTSOCIETY
www.apnrts.ap.gov.in /APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్ +91 863 2340678 +91 85000 27678




Powered by NamastheAndhra.com